## నియోజకవర్గంలో సెక్షన్ 30 అమలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రామచంద్రపురం నియోజకవర్గంలో సెక్షన్ 30 అమల్లో ఉందని ఎన్నికలు పూర్తయ్యే వరకు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రామచంద్రపురం డిఎస్‌పి బి. రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు, ఊరేగింపులు వంటివి నిర్వహిస్తే ముందస్తు అనుమతులు తీసుకోవాలని ఆయన వివరించారు.. నిబంధనలు రామచంద్రపురం, కె.గంగవరం, ద్రాక్షారామ, మండపేట అంగర పోలీస్ స్టేషన్ పరిధిలో వర్తిస్తాయన్నారు.అదేవిధంగా మతపరమైన జాతరలు, ఊరేగింపులు వంటివి నిర్వహించేందుకు ముందుగా రామచంద్రపురం డిఎస్‌పి నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. దీంతోపాటుగా కార్యక్రమాల్లో డిజెలు ఉపయోగించరాదన్నారు. నిబంధన అతిక్రమించిన వారిపై చట్ట పరమైనచర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# పంచాయతీలకు పవర్ కట్

- ప్రభుత్వ నిర్వాకంతో చీకట్లో పల్లెపాలన
- బిల్లులు చెల్లించలేని స్థితిలో పంచాయతీలు
- గడువు కోరుతున్న సర్పంచులు

తాటిపాక పంచాయతీ(ఇన్‌సెట్)లో కరెంటు కోతలో విధులను నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బంది

ప్రజాశక్తి-రాజోలు

పల్లెల్లో కొత్త వెలుగులు నింపుతున్నామంటూ చెబుతున్న ప్రభుత్వం పలుకులకు చేతలకు పొంతన ఉండట్లేదు. పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాల్లో చీకట్లు అలముకున్నాయి. విద్యుత్తు బిల్లుల బకాయిలు చెల్లించలేదంటూ గత నెల 30న రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి, పి.గన్నవరం, మామిడి కుదురు మండలాలలోని సుమారు 45 పంచాయతీల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. పలుమార్లు నోటీసులు జారీచేసినా స్పందన లేకపోవడంతో ఈ చర్య తీసుకున్నట్లు తూర్పుప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ (ఇపిడిసిఎల్) అధికారులు పేర్కొన్నారు. ఇచ్చిన గడువులోగా బకాయిలు చెల్లించని గ్రామ పంచాయతీల నుంచి బకాయిల వసూలుకు ప్రత్యేక బందాలను నియమించారు. ౖ

కొన్ని పంచాయతీలు సుమారు రూ.2 కోట్ల వరకూ చెల్లించాయి. మరికొన్ని పంచాయతీల పాలకమండలి సభ్యులు స్పందించకపోవడంతో ఆయా కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. కోనసీమ 16 మండలాల్లో పలు పంచాయతీ కార్యాలయాల విద్యుత్ ఫ్యూజులు తొలగించారు.

### బిల్లుల బకాయిలపై అయోమయం

జిల్లాల వారీగా పంచాయతీల్లో ఏ నెల ఎంత విద్యుత్తు వినియోగమైంది, ఎంత మొత్తం చెల్లించాలన్న సమగ్ర సమాచారాన్ని విద్యుత్తు సంస్థ అధికారులు ఇవ్వడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నెలవారీగా విద్యుత్తు వినియోగ ఛార్జీలను కార్యదర్శులకు ఇవ్వాల్సి ఉండగా, ఇలా చేయడం లేదు. ఏటా మార్చి నెలాఖరులో బకాయి ఉన్నారంటూ తమపై ఒత్తిడి తెస్తున్నారని కొందరు గ్రామ కార్యదర్శులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏ నెల.. ఎంత విద్యుత్తు వినియోగించారన్న దానిపై సమాచారం లేకపోవడమూ అయోమయానికి దారితీస్తోంది. ఈ ఏడాది విడుదలైన 15వ ఆర్థిక సంఘ నిధులతో గ్రామాల్లో అభివద్ధి పనులు చేసి బిల్లులు చెల్లించారు. నిధులు ఖాళీ అయిన సమయంలో విద్యుత్తు అధికారుల నుంచి ఒత్తిడి రావడంతో ఏమిచేయాలో పాలుపోని స్థితి గ్రామీణ పాలకులకు ఏర్పడింది.

### జిల్లాలో రూ.20 కోట్ల బకాయిలు

కోనసీమ జిల్లావ్యాప్తంగా విద్యుత్తుశాఖకు సంబంధించి రూ.20 కోట్ల మేర పంచాయతీల నుంచి విద్యుత్తు బకాయిలు చెల్లించాల్సిఉంది. ఆ శాఖ ఫిబ్రవరి 22వ తేదీ నుంచి పంచాయతీలపై ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తోంది. డిపిఒ, డిఎల్‌పిఒలతో నిత్యం సంప్రదింపులు చేస్తున్నారు.

గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఫిబ్రవరి వరకు 11 నెలలకు సంబంధించిన బకాయిలు చెల్లించాలని కార్యదర్శులపై ఒత్తిడి చేస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారులు సైతం ఆర్థిక సంఘం నిధులతో పూర్తి స్థాయి బకాయిలు చెల్లించాలని కార్యదర్శులను ఆదేశిస్తున్నట్లు సమాచారం. గత నెలలో సుమారు రూ.5 కోట్ల మేర బకాయిలు వసూలైనట్లు తెలిసింది.

### ఎందుకీ పరిస్థితి..!

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే నిధులను ఆయా పంచాయతీలు పారిశుధ్య నిర్వహణ, ఇతర అభివృద్ధి పనులకు ఖర్చు చేసేవి. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీలను నిర్వీర్యం చేసింది. పంచాయతీలు, సచివాలయాలు వేర్వేరు అని చెప్పినా, సచివాలయాల నిర్వహణ ఖర్చులు సైతం ఒకానొక సమయంలో పంచాయతీలపై మోపింది.

పైగా వాటికి విడుదలైన ఆర్థిక సంఘం నిధులను సర్పంచులు, కార్యదర్శులకు సంబంధం లేకుండా దొడ్డిదారిన తీసుకుని విద్యుత్తు బకాయిలు చెల్లించింది. దీనిపై కేంద్రానికి ఫిర్యాదు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆజమాయిషీ లేకుండా పంచాయతీలకు ప్రత్యేక ఖాతాలు తెరిచారు. అయినా ఇటీవల విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 40 శాతం సొమ్ము విద్యుత్తు బకాయిల కోసం వినియోగించాలని పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

### బిల్లుల చెల్లింపు కొంత సమయం ఇవ్వాలి

మా పంచాయతీలో పాతబకాయిలున్నాయని ఇప్పటివరకు ఆర్థిక సంఘం, సర్‌ఛార్జ్ నిధులు 2022-23 రూ.44 లక్షలు జమచేసుకొన్నారు. ఇంకా రూ.2023-2024 రూ.11 లక్షలు కరెంట్ కు జమచేసుకున్న, ఇంకా బకాయి పూర్తిగా జమకాలేదని గత నెల 30న విద్యుత్ తొలగించారు. దీంతో పంచాయితీ కార్యాలయం చీకటలో పాలన అందించాల్సిన పరిస్థితి. 1000 బిల్లు అయితే రూ.3 వేలు సర్ చార్జులు వేశారు. తక్షణమే సర్ ఛార్జీలు కట్ చేయాలి.పంచాయితీ ఎంత బిల్లు కట్టాలో స్పష్టత ఇవ్వాలి.బిల్లుల చెల్లింపుకు సమయం ఇచ్చి విద్యూత్ పునరుద్ధరణ చేయాలి.

**-కోటిపల్లి రత్నమాల, సర్పంచ్ తాటిపాక,రాజోలు మండలం**

## సమస్యాత్మక ప్రాంతాల్లో కవాతు

ప్రజాశకి-అమలాపురం

ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసు బృందాలు

అమలాపురం సబ్ డివిజన్ ఐ.పోలవరం పోలీస్ స్టేషన్ల పరిధిలోని గోగుల్లంక, భైరవలంక గ్రామాల్లో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు, సమస్యాత్మక గ్రామాల్లో స్థానిక పోలీసులు కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఎన్నికల విషయమై ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకొనుటకు ప్రజలకు భరోసా కల్పించినారు. అవగాహన కార్యక్రమం నిర్వహించినారు.

కొత్తపేట సబ్ డివిజన్ పి.గన్నవరం పోలీస్ స్టేషన్ల పరిధిలోని నాగుల్లంక మానేపల్లి గ్రామాలలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు, సమస్యాత్మక గ్రామాలలో స్థానిక పోలీసులు కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఎన్నికల విషయమై ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రజలకు భరోసా కల్పించారు. అవగాహన కల్పించారు.

## వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్‌కు శశికళ ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం

యు.శశికళ

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏలూరు వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ సెంటర్ కి అమలాపురం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి యు.శశికళ ఎంపికైంది. ఆమె ఎంపికపై స్పోర్ట్స్ అఫ్ ఇండియా ఏలూరు సెంటర్ నుండి అధికారికంగా ఉత్తర్వులు అందినట్లు కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత నెలలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సాయి స్పోర్ట్స్ హాస్టల్ కోచింగ్ సెంటర్ కి సెలక్షన్ ట్రయిల్స్‌లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ సెంటర్‌కి ఎంపికైన ఈ సందర్భంగా ఆయన తెలి పారు. శశికళకు కోనసీమ వెయిట్ లిఫ్టిం గ్ అసోసి యేషన్ ప్రతి నిధులు ఎనుముల కృష్ణం పద్మరాజు, ఒంటెద్దు వెంకన్న నాయుడు, దొమ్మేటి వెంకటరమణ, నగబేరి కృష్ణమూర్తి, గారపాటి చంద్రశేఖర్, పిఇటి వి.బుజ్జి, మట్టపర్తి వెంకట సముద్రం తదితరులు శుభాకాంక్షలు తెలిపారని కోచ్ వెంకటేశ్వర రావు చెప్పారు.

### బాలాంత్రంలో సూర్య ప్రకాష్ పర్యటన

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం లో గల బాలాంత్రం గ్రామంలో శుక్రవారం వైసిపి అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ పర్యటించారు. ఈ సందర్భంగా వైసిపిలోకి పలువురు చేరారు. వారికి నియోజకవర్గ ఎంఎల్ఎ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో సిఎం జగనన్న పాలన ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### ఘనంగా నూకాంబిక జాతర ప్రారంభం

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర, కపిలేశ్వరపురంలో నూకాంబిక అమ్మవారు జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్ర వారం కపిలేశ్వరపురం గ్రామంలో ఆనవాయితీగా మోదుగ పువ్వులతో అలంకరించిన అమ్మవారి గరగను గ్రామ వీధుల్లో ఊరేగించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ జాతర మహోత్సవాల్లో భాగంగా ఈనెల 6న అమ్మవారి చిన్న జాతర, 7 న పెద్ద జాతర, 8న తీర్థం, నైవేద్యాల సమర్ప, 9న ఉగాది వేడుకలతో ముగిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆలయాలను రంగులతో సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ దీపాలను అలంకరించారు .

### నేడు ఉచిత మెడికల్ క్యాంప్

ప్రజాశకి-మండపేట

మహాత్మా గాంధీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండపేట లో శనివారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు క్లబ్ అసోసియేషన్ తెలియజేసింది. రూ.2500 విలువగల పరీక్షలను శనివారం ఉదయం 7 గంటల నుంచి పూర్తి ఉచితంగా అందిస్తున్నామని తెలిపింది. ఇందులో భాగంగా ఆస్ట్రోపోరోసిన్, ఆర్థరైటిస్, పరీక్షలను నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామని వీటివలన కీళ్లనొప్పుల సమస్యలను ఆదిలోనే తెలుసుకుని తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా అనుభవజ్ఞులైన డాక్టర్లు సూచిస్తారని సభ్యులు తెలిపారు.

### పలు గ్రామాల్లో టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - అంబాజీపేట

పసుపల్లిలో ప్రచారం చేస్తున్న హరీష్, మాథూర్, గిడ్డి సత్యనారాయణ

పి.గన్నవరం ఎంఎల్ఎ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో అంబాజీపేట మండలంలో పసుపల్లి, ముక్కామల గ్రామాలలో ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ బాలయోగి శుక్రవారం పర్యటించారు. గ్రామాలలో దీర్ఘకాలిక సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిస్కార హామీలు ఇస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ కోనసీమ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్‌డిఎ భాగస్వామ్యం కీలకమని తెలిపారు. దీనికి అనుగుణంగా అమలాపురం పార్లమెంటుతో పాటు 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమమలో నియోజకవర్గ టిడిపి, జనసేన ఎంపిపి, సర్పంచ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బెండమూర్లలంకలో ఆనందరావు ప్రచారం

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

అల్లవరం మండల టిడిపి అధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో బెండమూర్లంక గ్రామకమిటీ అధ్యక్షులు యాళ్ల కాసుబాబు అధ్యక్షత అమలాపురం నియోజకవర్గం టిడిపి అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు బెండమూర్లంక లో ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే సిఎంగా చంద్రబాబు రావాలని, ఎనికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకి వేయాలన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబ, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి కర్రి రామ స్వామి, టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

ప్రచారంలో పాల్గొన్న మంత్రి విశ్వరూప్

అల్లవరం మండల వైసిపి మండల అధ్యక్షులు కొనుకు బాపూజి అధ్యక్షతన సామంతకుర్రు, ఎస్. పల్లిపాలెంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్ శుక్రవారం ఇంటింటకీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపికి ఓట్లు వేసి మరలా వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ఓటర్లను అభ్యర్ధించారు . జగన్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను కుల, మత, పార్టీలకు అతీతంగా అమలు చేసిందన్నారు. రాష్ట్రంలో అభివద్ధి కి, ప్రజల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం నిరంతరం కషి చేసిందన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్.జగన్‌ను మరలా ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి, సర్పంచులు సుందరనీడి సాయి, కొల్లు వెంకటరమణ, ఎంపిటిసి సభ్యుడు కర్రీ శీను, వైసిపి నాయకులు చెల్లిపోయిన శ్రీనివాసరావు, నాది శ్రీనివాసరావు, పల్లి జేమ్స్, పాటి శ్రీరామ్, యెల్లమెల్లి బోసు తదితరులు పాల్గొన్నారు.

### వాడపల్లిలో అధ్యయనోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కోనసీమ తిరుమల వాడపల్లి వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శుక్రవారం నుంచి మంగళవారం వరకు అయిదు రోజులు పాటు జరిగే అధ్యనోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. చతుర్వేద పారాయణ. ద్రవిడ వేదపారాయణం సాయంత్రం స్వామివారి పల్లకీలో గ్రామోత్సవం జరిగింది. చంగోళం పారాయణం నీరాజన మంత్రపుష్పములు తీర్థ ప్రసాద వితరణ, కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు.

### మసీదుల్లో రంజాన్ ప్రత్యేక ప్రార్ధనలు

ప్రజాశక్తి -మామిడికుదురు

మసీద్ నందు ముస్లిమ్‌ల ప్రార్థనలు

ఉపవాస రోజులు పాటిస్తున్న ముస్లిం లకు చివరి శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. షబ్బర్ అలీ జైది, సున్నీ జామియా మసీదు నందు తారీకు అన్వర్‌జీ చివరి శుక్రవారం ప్రాసస్త్యాన్ని వివరించారు. సుదూర ప్రాంతాల నుంచి ముస్లిమ్‌లు తరలివచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. అల్లా మాసంగా పిలువబడే రంజాన్ నెలలో దానధర్మాలు చేయాలని భక్తులకు వివరించారు.

### ఎంఎల్‌ఎ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి- మండపేట

స్థానిక కలువ పువ్వు సెంటర్ లోని జామియా మస్జిద్ లో ముస్లింలకు ఎంఎల్‌ఎ వేగుళ్ల శుక్రవారం సాయంత్రం ఇఫ్తార్ విందు నిర్వహించారు. వారితో కలిసి ఉపవాస దీక్ష విరమణలో పాల్గొన్నారు. తొలుత మసీదుకమిటీ మేనేజమెంట్ సభ్యులు ఎంఎల్‌ఎను సత్కరించారు. అనంతరం ఇఫ్తార్ విందు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, వేగుళ్ళ అజయ్ బాబు, టౌన్ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, మండపేట జామియా మసీదు కమిటీ అధ్యక్షులు ఎండి అల్తాఫ్, కరీం ఖాదరి, సల్మాన్‌హుస్సేన్, ఎండి అబ్దుల్ రజాక్ బడా తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంఎల్‌ఎ వేగుళ్ల

సత్కరిస్తున్న అరసం సభ్యులు

### ఊటుకూరికి పడాల రామారావు పురస్కారం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ బండారులంక గ్రామానికి చెందిన మాజీ మండలాధ్యక్షుడు, ప్రముఖ వస్త్ర వ్యాపారి ఊటుకూరి సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పడాల రామారావు పురస్కారం అందజేసి సత్కరించారని శుక్రవారం ఆయన ప్రకటనలో తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ప్రథమ వార్షికోత్సవం, స్వాతంత్ర్య సమరయోధులు, శతాధిక గ్రంథ కర్త పడాల రామారావు 18వ స్మారకోత్సవం రాజమహేంద్రవరం ఆదిత్య డిగ్రీ కళాశాల్లో ఇటీవల ( జరిగింది. ఊటుకూరికి ఈ పురస్కారాన్ని ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ కర్రి రామారెడ్డి, జిల్లా అరసం అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, డాక్టర్ తరపట్ల సత్యనారాయణ, డాక్టర్ పివి.సంజీవరావు, బొల్లినేని నాగార్జున, డాక్టర్ ఎస్‌పి.గంగిరెడ్డి, డాక్టర్ రమాదేవి, తేతలి సత్యసౌందర్య తదితరులు పాల్గొన్నారు.

### కార్టూ'నిజం'




# జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాశక్తి-యంత్రాంగం

భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితదరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్‌ఆశయసాధనకు కృషి చేయాలన్నారు.

**అమలాపురం** స్థానిక కలెక్టరేట్ నందు బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా తదితరులు పూలమాలలువేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్రం కోసం పోరాడు తూనే మరో వైపు సామాజిక సమానత్వం కోసం అలుపెరగని సమరం సాగించిన యోధుడు బాబు జగజ్జీవన్ రామ్ అన్నారు. దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం, అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను,జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా స్ఫూర్తిగా తీసు కొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి పి.జ్యోతిలక్ష్మి దేవి, మున్సిపల్ కమిషనర్లు, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, వసతి గహ సంక్షేమ అధికారులు జనపల్లి కొంకాపల్లి సాంఘిక సంక్షేమ వసతి గహాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పలగుప్తంలో జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు

**రామచంద్రపురం** పట్టణంలో కోటపేటలో ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి రామచంద్రపురం నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపిఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ తదితరులు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. సుభాష్ మాట్లాడుతూ దళిత నాయకుడు జగజ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు. రామచంద్రపురం రూరల్ గ్రామాల్లో, కె.గంగవరం మండలంలోని పలుచోట్ల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. **ఆలమూరు** మండలంలోని జొన్నాడలో జగ్జీవనరామ్ జయంతి కార్యక్రమంలో వివిధ పార్టీల నేతలు వేర్వేరుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇందులో కొత్తపేట నియోజకవర్గ వైసీపీ ఎంఎల్‌ఎ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి తన పార్టీ శ్రేణులతోను, ప్రముఖ న్యాయవాదిగా పేరొందిన రాష్ట్ర టిడిపి న్యాయ విభాగపు ప్రధాన కార్యదర్శి కె.సునీల్ కుమార్ తన పార్టీ శ్రేణులతోను హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు. **మండపేట..** టిడిపి కార్యాలయంలో ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావు ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అందరికీ స్వీట్లు పంచారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రాం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, వల్లూరి నారాయణమూర్తి, మందపల్లి చంద్రశేఖర్, ధూళి జయరాజు, వల్లూరి దొరకయ్య, తదితర్లు పాల్గొన్నారు. **మామిడికుదురు** అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కషి చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని మాజీ మంత్రి రాజోలు వైసిపి అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. ఈదరాడ కలింగ పేటలో చేట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జగ్జీవన్‌రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పిపించారు కార్యక్రమం లో ఎంపిపి కుసుమ వనజకుమారి, కటకంశెట్టి ఆదిత్య, వై.సూరిబాబు, బండారు కాశీ, వడ్డి ఆదిబాబు పాల్గొన్నారు. దీప్తి విద్యాసంస్థల్లో డివివి.సత్య నారాయణ ఆధ్వర్యంలో మామిడికుదురు సెంటర్ లో కాంగ్రెస్ నేతలు అప్పన శ్రీ రామకష్ణ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. **అంబాజీపేట** సమ సమాజ స్థాపనకు కషి చేసిన కషివరుడు డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ అని పలువురు వక్తలు కొనియాడారు. నేదునూరి పెద్దిరాజు ఇంటి వద్ద శుక్రవారం జగజీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో పెదపూడి శ్రీనివాసరావు, మంద రాజేష్, ఉందుర్తి పరంజ్యోతి, కాసా నాగమల్లేశ్వరరావు, జి.నరేష్,చిక్కం పల్లంరాజు, తదితరులు,ఎమ్మార్పిఎస్ నాయకులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** జగ్జీవన్ రామ్ జయంతిని మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని జగ్జీవన్ రామ్ విగ్రహాలకు ఎమ్ఆర్ పిఎస్ మండల అధ్యక్షుడు సత్తాల దుర్గారావు ఆధ్వర్యంలో నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఎమ్ ఆర్ పిఎస్ నాయకుడు అలివెల రాంబాబు, వంగలపూడి నరసింహామూర్తి, మోకాటి రామ్మూర్తి, వంగలపూడి గణపతి, దిగుమర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **కొత్తపేట** మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని కొత్తపేటలోని బండారు బులిసత్యం చంద్రవతి కాపు కల్యాణ మండపంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . **ముమ్మిడివరం** స్థానిక జిల్లా సమగ్ర శిక్షా కార్యాలయం నందు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎ.మధుసూదన తదితరులు పూలమాల వేసి నివాళులుఅర్పించారు. కార్యాలయ సూపరింటెండెంట్ వెంకటేశ్వర రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

# నేరాలు ఘోరాలు

## విద్యుత్ స్తంభాన్ని ఢీ కొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ముమ్మిడివరం

మోటారు బైక్‌పై వెళ్తూ అడ్డొచ్చిన గేదెను తప్పించబోయి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్న ఘటనలో ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. ముమ్మిడివరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నేదునూరుకు చెందిన నక్కా శ్రీనివాస్, పుల్లేటికుర్రు రామాలయం పేటకు చెందిన నక్కా శ్రీరామ్ గడియార స్తం ప్రాంతంలోని అపోలో ఫార్మసీలో పని చేస్తున్నారు. ఇరువురు శుక్రవారం కాకినాడలోని ప్రధాన కార్యాలయానికి బైక్‌పై వెళ్లారు. అనంతరం అదేబైకుపై తిరుగు పయనమయ్యారు. వారు ముమ్మిడివరం పంచాయతీ పరిధిలోని స్థానిక బొండాయికోడు ప్రాంతానికి వచ్చేసరికి గేదె అడ్డుగా వచ్చింది. దాన్ని తప్పించబోయి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నక్కా శ్రీరామ్(31) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శ్రీరామ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ డి.సురేష్‌బాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపిటిసి మృతి

ప్రజాశక్తి - కాజులూరు

ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో ఎంపిటిసి మాజీ సభ్యులు ముడికి నాగేశ్వరరావు(70) మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం.. ముడికి నాగేశ్వరరావు కాజులూరు నుంచి తిప్పరాజుపాలెంకు బైక్‌పై వెళ్తున్నాడు. ఇదే సమయంలో కాజులూరు వైపు బైకుపై వస్తున్న యువకులు వేగంగా వచ్చి ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో నాగేశ్వరరావు కిందపడి గాయపడ్డారు. వెంటనే స్థానికులు ఆయన్ని రామచంద్రపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తులసీరామ్ తెలిపారు. 2014 నుంచి 19 వరకు ఆయన తిప్పరాజుపాలెం, చేదువాడ ఎంపిటిసి సభ్యునిగా ఉన్నారు. నాగేశ్వరరావు మృతి పట్ల రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్, వైసిపి రామచంద్రపురం నియోజకవర్గ అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్, జడ్‌పిటిసి సభ్యులు వనుము వెంకటసుబ్బారావు, ఎంపిపి మాత భారతి, తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## జిల్లా వ్యాప్తంగా పోలీసుల తనిఖీలు

ప్రజాశక్తి - అమలాపురం

ఎస్‌పి శ్రీధర్, ఎస్ఇబి ఎస్‌పి ఎన్.ఖాదర్‌బాషా ఆదేశాల మేరకు పోలీసులు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా తనిఖీలు, పేకాటస్థావరాలు, సారా కేంద్రాలపై దాడులు నిర్వహించారు. కొత్తపేట సబ్-డివిజన్‌లోని ఆలమూరు, పి.గన్నవరం పోలీసు స్టేషన్ల పరిధిలో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారి నుంచి రూ.13,850 నగదు, ఆరు బైకులను స్వాధీనం చేసుకున్నారు. రెండు కేసులను నమోదు చేశారు. జొన్నాడ చెక్‌పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఎటువంటి బిల్లులు లేని రూ.1,98,500 నగదును సీజ్ చేశారు. అమలాపురం, ఆలమూరు, కొత్తపేట, ముమ్మిడివరం, రాజోలు, రామచంద్రాపురంలో సెబ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 8 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 365 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్, 24 నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిల్స్, 25 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 7 కేసులను నమోదు చేశారు.

## లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని ఏడిదలో శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఏడిద బల్లగేటు సెంటర్‌లో లారీ ఢీకొని చేతిపై నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. స్థానికులు 108కి సమాచారం అందించగా క్షతగాత్రుడిని మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ తీసుకెళ్లారు. గాయపడిన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కాంగ్రెస్ ఇంటింటా ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి - యానాం

ఈ నెల 19 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి .వైధిలింగంను గెలిపించాలంటూ యానాం ఎన్నికల ఇన్‌ఛార్జ్ మల్లాడి సత్తిబాబు ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. శుక్రవారం తీర ప్రాంతమైన సావిత్రి నగర్, గిరియాంపేటలో ఆయన పర్యటించి ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మేలు చేస్తుందని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మల్లాడి బీరాస్వామి, ప్రసాద్‌రాజు, చీకట్ల రామకృష్ణ, లంకే అంజయ్య,. కె.శ్రీను, సుబ్బారావు, చక్రవర్తి, బంగారం, వేపాటి వెంకటేశ్వర్లు, హరి సత్యనారాయణ, మున్నా, గణేష్, పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

పెద బ్రహ్మదేవం గ్రామంలో శ్రీ శారద రామకృష్ణ సేవాసమితిలో శనివారం విశ్వ మానవతా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత హోమియోపతి వైద్య శిబిరం నిర్వహిం చనున్నట్లు సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఫిట్స్, చిన్నపిల్లల్లో మందబుద్ధి, మాటలు లేకపోవడం, మానసిక సమస్యలు, ఆస్తమా, బ్రెయిన్ సమస్యలు, పక్ష వాతం, ఎన్నో సంవత్సరాలుగా నిద్ర పట్టక పోవ డం, కీళ్లవాతం, హార్ట్ సమస్యలు, పైల్స్, ఫిస్టులా, సోరియాసిస్, డెంగ్యూ ఫీవర్స్, మరియు స్త్రీలలో వచ్చే అన్ని రకాల గైనిక్ అనారోగ్య సమస్యలకు ఉచితంగా వైద్య సేవలందించడం జరుగుతుం దన్నారు. అవసరమైన వారికి ఉచితంగా హోమి యోపతి మందులు అందిస్తా మన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వైద్య శిబిరం కొనసాగుతుందని తెలిపారు.

# అద్దెభవనాల్లోనే ప్రభుత్వ కార్యాలయాలు

- సబ్‌రిజిస్ట్రార్, తపాలా కార్యాలయాల్లో సిబ్బంది ఇబ్బందులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు,ఉద్యోగులు

ప్రజాశక్తి-మండపేట

నిత్యం ప్రజలతో సంబంధం ఉండే తపాలా, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏళ్ల తరబడి అరకొర వసతులతో అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. కార్యకలాపాల నిమిత్తం వచ్చేవారంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిబ్బందికి అవస్థలు తప్పడం లేదు. అయినా సొంత భవనాల నిర్మాణంపై అటు పాలకులు ఇటు అధికారులు దష్టి సారించకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. మండపేట పట్టణంలో ప్రధాన తపాలా కార్యాలయం 1970వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు. నాటి నుంచి నేటి వరకు ఈ కార్యాలయం అద్దె భవనంలోనే కొనసాగుతోంది. ప్రస్తుతం ఈ కార్యాలయానికి ప్రభుత్వం రూ.22500 అద్దె చెల్లిస్తోంది. ఈ తపాల కార్యాలయంలో పొదుపు పథకాలుతో పాటు జన సురక్ష పథకాలు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, ఆధార్ సర్వీసులను ప్రభుత్వం అందిస్తుంది. ఈ ఏడాదిలో దాదాపు 1200 సుకన్య సమద్ధి అకౌంట్లతో గత ఏడాది ఏప్రిల్ నెలలో 200లు పైగా మహిళా సమాన్ సేవింగ్స్ ఖాతాలు, అంతేకాకుండా 2000 అన్ని రకాల పొదుపు పథకాలు ప్రారంభించిన కృషిని అధికారులు, ఖాతాదారులు అభినందిస్తున్నారు. మహిళా దినోత్సవ సందర్భంగా ఒకే రోజులోనే 100 సుకన్య సమద్ధి ఖాతాలు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ 140000 ప్రీమియం సాధించిన తపాలా ఉద్యోగులు కొండపల్లి సూర్య నారాయణ, నారాయణరావు (బాబి) రికార్డు నెలకోల్పి అందరి ప్రసంలు అందుకున్నారు. ఈ కార్యాలయం పట్టణానికి దూరంగా ఉండటంతో ఖాతాదారులు, వయోవద్ధులు, నెలవారీ వడ్డీలు తీసుకోవడానికి వచ్చేవారు ఇబ్బందులు పడతున్నారు.

ఆధార్ సర్వీస్ ఉన్న ఉద్యోగుల కొరత వల్ల పూర్తి స్థాయిలో సేవలు అందిచలేకపోతున్నారు. అంతేకాకుండా ఈ కార్యాలయలం శ్మశానానికి ఆనుకుని ఉండటంతో ఇక్కడి ఉద్యోగులు కరోనా సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోన్నారు. స్థానిక రాజారత్న జంక్షన్ సమీపంలో ఉన్న

అద్దె భవనంలో మండపేట తపాలశాఖ కార్యాలయం

వరండాలో రిజిస్టేన్ కోసం పడిగాపులు కాస్తున్న కక్షిదారులు

సబ్ రిజిస్ట్రారు కార్యాలయానికి మండపేట పట్టణం, కపిలేశ్వరపురం, ఆలమూరు, కడియం, మండపేట మండలాల్లోని పలు గ్రామాలు కాగా కపిలేశ్వరపురం7, ఆలమూరు2, కడియం2, మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయి. భూములు కొనుగోలు ఆస్తుల రిజిస్ట్రేషన్, ఇసిల నకళ్లు కోసం అధిక సంఖ్యలో ప్రజలు కార్యాలయానికి వివిధ గ్రామాల నుంచి వస్తుంటారు. ఏడాదికి రూ.18 కోట్ల లక్ష్యంకాగా 70 శాతం వరకు ఆదాయం వస్తుంది. ప్రత్యేక హెడ్ ఎసిల్ 10 నుంచి 100 వరకు వెండర్స్ ద్వారానే అమ్ముతున్నారు. ప్రతి రోజు 10 నుంచి 20 వరకు రిజిస్ట్రేన్లు జరుగుతుంటాయి.1925వ సంవత్సరంలో ఏర్పడిన ఈ కార్యాలయం నేటికి సుమారుగా 99 సంవత్సరాలు పూర్తి చేసుకుంది.

### అవస్థలు పడుతున్న ప్రజలు, సిబ్బంది

ఈ కార్యాలయ భవనం ఇరుకుగా ఉండటంతో పాటు కక్షిదారులు వేసి ఉండే గది లేకపోవడంతో ఆరుబయట వరండాలోనే రిజిస్టేన్ కోసం ప్రజలు పడిగాపులు కాస్తున్నారు. అంతేకాకుండా కార్యాలయం పైఅంతస్తులో ఉండటంతో వృద్ధులు రిజిస్ట్రేన్లకోసం పైకి ఎక్కేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని పాలకులు, అధికారులు చెబుతున్నప్పటికి నేటికి సోంత భవనం నిర్మాణానికి కృషి చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనబడుతుందని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ప్రభుత్వ కార్యాలయం చిన్న వీధిలో ఉండటం, వెళ్లేందుకు వీల్లేని పరిస్థితి నెలకొందని కక్షిదారులు అంటున్నారు. అంతే కాకుండా మెయిన్ రోడ్డులో ఈ కార్యాలయానికి చెందిన అడ్రస్ సూచించే బోర్డు కూడా లేకపోవడంతో వివిధ గ్రామాల సేవలు పోందేందుకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

### చొరవచూపించని పాలకులు, అధికారులు

పట్టణంలోని గృహనిర్మాణ సంస్థ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ కార్యాలయం, వాణిజ్య పన్నుల కార్యాలయం, కార్మికశాఖ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించే దిశగా పాలకులు, అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.

## జిల్లా వ్యాప్తంగా అమలులో 144 సెక్షన్

ప్రజాశక్తి-అంబాజీపేట

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ కాండక్టు జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ ఉత్తర్వులు ప్రకారం 144 సిఆర్‌పి సెక్షన్ అమలులో ఉన్నందున కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో 11 పోలీస్ స్టేషన్ల పరిధిలో అనుమతి తప్పనిసరి అని పి.గన్నవరం సిఐ ప్రశాంత్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ నాయకుల సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ఎలక్షన్ క్యాంపెయన్లు, పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవాలు, చేపట్టరాదన్నారు. కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో కలిసి నిర్వహించుకునే శుభ కార్యక్రమాలకు డిఎస్‌పిఅనుమతి తప్పనిసరి అన్నారు. డీజే, సౌండ్ సిస్టమ్‌నకు అనుమతి లేదని వాటిని ఉపయోగించిన స్వాధీనం చేసుకుని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారన్నారు. సౌండ్ సిస్టం అవసరమైతే ఒక మైకుకు రూ.వంద చలానా కట్టి డిఎస్‌పి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు.

## కాలువలోకి దూసుకు పోయిన కారు

ప్రజాశకి-ఆత్రేయపురం

రావులపాలెం వెళుతున్న కారు శుక్రవారం రాత్రి పంట కాలు వలోకి దూసుకు పోయింది. వివరాలు ఇవి.. తాడేపల్లిగూడెం నుంచి బొబ్బర్లంక మీదుగా రావులపాలెం వెళ్తున్న కారు శుక్రవారం రాత్రి ఉచ్చిలి పంపిన స్కీము సమీపంలోకి వచ్చేసరికి ఆటోని క్రాస్ చేయబోయి మధ్య డెల్టా ప్రధాన పంట కాలవలోకి దూసుకుపోయింది . కారు పూర్తిగా మునిగి పోయింది. అయితే డ్రయివర్ సూర్య సురక్షితంగా బయట పడ్డాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ ఎస్.శ్రీని వాస్ హుటాహుటిన అక్కడ చేరుకుని కారుని జెసిబి సాయంతో బయటకు తీయించారు.

## నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

యువత తమలోని నైపుణ్యాలను మెరుగు పరుచుకుని ఉన్నత శిఖరాలకు చేరేందుకు కృషి చేయాలని కలెక్టర్ జె.నివాస్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక సూర్య కళా మందిరంలో సంజీవ్ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వివిధ కళాశాల లకు చెందిన విద్యార్థు లను అందరిని సమకూర్చి, సమన్వయం చేసు కుంటూ కార్య క్రమాన్ని నిర్వహించడం అభినంద నీయమని అన్నారు.

**పత్రిక సవరణ ప్రకటన**

ది.వి. 05-04-2024వ తేదీన ఇచ్చిన ప్రకటనలో **O.S. 88/2019** కి బదులు O.S. 214/2015 గా ముద్రణ జరిగినది. సదరు ప్రకటనలో O.S. 214/2015 కి బదులు **O.S. 88/2019** గా భావించాలి అని ఈ సవరణ ప్రకటన ద్వారా ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయుచున్నాము.

V.GOPALA RAO
Cell: 9849146692
B.V.V.S.KAMESWARA RAO
Advocates, Ratnampeta Ramachandrapuram
రామచంద్రాపురం
ది.04-04-2024

**లింకు దస్తావేజులు పడిపోయినవి**

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, జి.మేడపాడు గ్రామం, కచేరి వీధి, డోర్ నెం. 5-110 కు చెందిన ఆచంట రాంబాబు (లేటు) గారి భార్య ఆచంట సుజాతకు చెందిన కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, జి.మేడపాడు గ్రామంలో సర్వే నెం. 272/19లో 501 చదరపు గజాలు స్థలంనకు చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజులు 1) 3172/2002, 2) 4125/2015, 3) 4353/2015 లు ది. 05-03-2024 నాడు సామర్లకోటలో జిరాక్సు తీయించుకొనుటకు వెడుతుండగా మార్గం మధ్యలో పడిపోయినది. కావున సదరు లింకు దస్తావేజులు ఎవరికైనా దొరికిన ఎడల క్రింది చిరునామాకు అందచేయమని కోరుతున్నాను.

**ఆచంట సుజాత, W/o. రాంబాబు (లేటు)**
**డోర్ నెం. 5-110, కచేరి వీధి, జి.మేడపాడు**
**సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా**
**సెల్: 7013384245**

**CONDITIONAL NOTICE TO RESPONDENT FOR FURNISHING SECURITY**

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తాడేపల్లిగూడెం

I.A. No. 1186/2023, O.S. No. 48/2023

*Between:*

1. ఉన్నమట్ల రమేష్‌బాబు -పిటీషనర్/వాది

మరియు

1. తళంశెట్టి ఆదినారాయణ -రెస్పాండెంట్/ ప్రతివాది

*టు:*

రెస్పాండెంట్/ ప్రతివాది: తళంశెట్టి ఆదినారాయణ, తండ్రి: సూర్యారావు, నివాసం: చిపూరగూడెం, నల్లజర్ల మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా.

మీ పై శ్రీ కోర్టు వారు Conditional Atachment జారీ చేసిరి. మీకు ఎన్నిసారు నోటీసులు పంపించుచున్నప్పటికీ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున మీకు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలు పరుచుటకు ఉత్తర్వులు ఇచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం ప్రకటన వెలువడిన 48 గంటలలో Suit Amount రూ. 27,15,733/-లు Suit మొత్తమునకు ఇవ్వవలసినదిగా, అట్లు ఇవ్వనిచో పిటీషన్ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని జప్తు చేయుదమని ఇందు మూలముగా మీకు తెలియపర్చడమైనది.

*వాయిదా తేది: 06-4-2024*

వి.ఆర్.వి.ప్రసాద్
అడ్వకేట్, కొవ్వూరు
స్థలం: కొవ్వూరు
తేది: 05-4-2024
సెల్: 9182654902

**KANAKADURGA FINANCE LIMITED**
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్: 2-1-81, ఫస్ట్‌ఫ్లోర్, హనుమాన్ కాంప్లెక్స్, కెంఎఫ్ మెయిన్‌రోడ్డు, ఖజానా జ్యూయలరీ ప్రక్కన, అమలాపురం.
- ఫస్ట్‌ఫ్లోర్, పద్మజ థియేటర్ రోడ్డు, మల్కిపురం
- ఫస్ట్‌ఫ్లోర్, ద్వారకా కాంప్లెక్స్, బస్టాప్ ఎదురు, విక్టరీ గార్డెన్ ప్రక్కన, రావులపాలెం. - D.no:6-7-21/8, first floor, Sai Complex, Opp.Viveka Junior College, Balaji Road,Tuni

**బంగారు వేలం ప్రకటన**

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-04-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచ్ ఆఫీసు నందు 1316.09 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు #238-4-11, Subbammadevi High School Road, Opp.Zed Labs, R.R.Peta, Eluru. నందు వేలం వేయబడును. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావలెను. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్
KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road, Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager, p.hemanth kumar 8074656196

**ప్రకటన**

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

O.S. 226/2023

Between:
పెంకే రామకృష్ణ ...వాది
మరియు
పెంకే సూర్యకాంతం వగైరాలు ...ప్రతివాదులు

టు:
2వ ప్రతివాది :
పెంకే కృష్ణవేణి, W/o. (లేటు) ప్రభాకరరావు, డో.నెం. 2-304, ఇంటి నెం. 10, శ్రీ సాయిరామ్ రెసిడెన్సీ, టి.వి.ఎస్. షోరూం, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావా ఓ.ఎస్. 226/2023 నందు శ్రీ కోర్టువారు 2వ ప్రతివాదికి ఎన్నిపర్యాయములు సమన్లు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా త్రిప్పి పంపించి వేయుచున్నందున ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా శ్రీ పై కోర్టువారు జారీ చేసిన నోటీసు ప్రకారంగా 2వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 22-04-2024 సం॥రం** తేదీన వాయిదా ఉన్నది. **ది. 22-04-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది కృతంగా గానీ హాజరు కావలెను. అట్లు కాని యెడల పై నెంబరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //
రెడ్డిపల్లి సీతన్న
కడిమిశెట్టి నారాయణరెడ్డి, అడ్వకేట్స్
పిఠాపురం. పిఠాపురం.
ది.05-04-2024 సెల్: 9848562162

**ప్రకటన**

మహారాజశ్రీ పిఠాపురం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

I.A. 284/2023 in O.S. 226/2023

Between:
పెంకే రామకృష్ణ ...పిటీషనర్ / వాది
మరియు
పెంకే సూర్యకాంతం వగైరాలు ...రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

టు:
2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాది :
పెంకే కృష్ణవేణి, W/o. (లేటు) ప్రభాకరరావు, డో.నెం. 2-304, ఇంటి నెం. 10, శ్రీ సాయిరామ్ రెసిడెన్సీ, టి.వి.ఎస్. షోరూం, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు పిటీషన్ ఐ.ఎ. 284/2023 నందు శ్రీ కోర్టువారు 2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాదికి ఎన్నిపర్యాయములు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా త్రిప్పి పంపించి వేయుచున్నందున ఇందుమూలముగా ఈ ప్రకటన ద్వారా శ్రీ పై కోర్టువారు జారీ చేసిన నోటీసు ప్రకారంగా 2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాది హాజరు నిమిత్తం **ది. 22-04-2024** సం॥రం తేదీన వాయిదా ఉన్నది. **ది. 22-04-2024 తేదీ ఉదయం గం. 10-30 ని॥లకు** పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, న్యాయవాది కృతంగా గానీ హాజరు కావలెను. అట్లు కాని యెడల పై నెంబరు పిటీషను మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో //
రెడ్డిపల్లి సీతన్న
కడిమిశెట్టి నారాయణరెడ్డి, అడ్వకేట్స్
పిఠాపురం. పిఠాపురం.
ది.05-04-2024 సెల్: 9848562162

## రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

వృద్ధులకు, వితంతువులకు పేదలకు శుక్రవారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ద్రాక్షారామలో వెలంపాలెంలో గల బిషాబాజీయ జామియా మసీదులో జరిగిన ఈ కార్యక్రమం లో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ పాల్గొని రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. వెలంపాలెం సర్పంచ్ టేకుమూడి సుజాత, జనసేన నాయకులూ సయ్యద్ ఫాజిల్ , టిడిపి మండల అధ్యక్షులు భద్ర రావు, మురార్జీ తదితరులు పాల్గొన్నారు.

**గ్రామపంచాయతి కార్యాలయం - మామిడికుదురు**
మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

**టెండరు ప్రకటన**

రి.క. నెం./2024 తేది.05-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, మామిడికుదురు గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 10-4-2024 బుధవారం ఉదయం 10 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

| వ.నెం. | వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | 2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా | 500/- |
| 2 | 2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి | 500/- |
| 3 | 2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా | 500/- |
| 4 | 2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు | 500/- |

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- గౌస్ మొహిద్దీన్ (బాబు)
సర్పంచ్, గ్రామపంచాయతి, మామిడికుదురు

సం/- పి.ఎస్.వి.ప్రసాద్
పంచాయతి కార్యదర్శి, మామిడికుదురు

**గ్రామపంచాయతి కార్యాలయం - గోగన్నమఠం**
మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

**టెండరు ప్రకటన**

రి.క. నెం./2024 తేది.06-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, గోగన్నమఠం గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 12-4-2024 శుక్రవారం ఉదయం 11 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

| వ.నెం. | వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | 2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా | 500/- |
| 2 | 2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి | 500/- |
| 3 | 2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా | 500/- |
| 4 | 2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు | 500/- |

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీమతి అల్లు విజయలక్ష్మి సురేష్‌బాబు
సర్పంచ్, గ్రామపంచాయతి, గోగన్నమఠం

సం/- పి.ఎస్.వి.ప్రసాద్
పంచాయతి కార్యదర్శి, గోగన్నమఠం

**గ్రామపంచాయతి కార్యాలయం - నగరం**
మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

**టెండరు ప్రకటన**

రి.క. నెం./2024 తేది.05-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, నగరం గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 10-4-2024 బుధవారం మధ్యాహ్నం 2 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

| వ.నెం. | వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | 2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా | 500/- |
| 2 | 2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి | 500/- |
| 3 | 2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా | 500/- |
| 4 | 2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు | 500/- |

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీమతి జాలెం రమణకుమారి
సర్పంచ్, గ్రామపంచాయతి, నగరం

సం/- పి.ఎస్.వి.ప్రసాద్
పంచాయతి కార్యదర్శి, నగరం

**గ్రామపంచాయతి కార్యాలయం - గెద్దాడ**
మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

**టెండరు ప్రకటన**

రి.క. నెం./2024 తేది.06-04-2024

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, గెద్దాడ గ్రామపంచాయతీకి 2024-25 సం॥రమునకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా సామాగ్రి సప్లై చేయుటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం చేసిన వారిచే ది. 12-4-2024 శుక్రవారం మధ్యాహ్నం 2 గం॥లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లకు డిపాజిట్ షెడ్యూలులో చూపిన విధముగా రుసుము చెల్లించి టెండరు దాఖలు చేయవలెను.

| వ.నెం. | వివరములు | ధరావత్తు |
|---|---|---|
| 1 | 2024-25 సం॥రమునకు ముగ్గు, బ్లీచింగ్, ఫినాయిలు మరియు పారిశుద్ధ్య పరికరములు సరఫరా | 500/- |
| 2 | 2024-25 సం॥రమునకు చేతి పైపులు విడి భాగములు, కుళాయి విడిభాగములు సరఫరా RWS/ PCWS సామాగ్రి | 500/- |
| 3 | 2024-25 సం॥రమునకు స్టేషనరీ బుక్స్ & ఫారమ్స్ సరఫరా | 500/- |
| 4 | 2024-25 సం॥రమునకు వీధి లైట్లు కొత్తవి మరియు విడి భాగములు | 500/- |

నోట్: గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లింపులు చేయబడును.

సం/- శ్రీమతి గుబ్బల గీతా భవాని నాగరాజు
సర్పంచ్, గ్రామపంచాయతి, గెద్దాడ

సం/- పి.ఎస్.వి.ప్రసాద్
పంచాయతి కార్యదర్శి, గెద్దాడ

**మీ జ్ఞాపకాల ఒడిలో...**



భౌతికంగా
మీరు మానుండి దూరమై
దివికేగి సంవత్సర కాలం గడిచినను...
మీతో జ్ఞాపకాలను
మరువలేకున్నాము...
మీ పవిత్రాత్మకు శాంతి
కలుగచేయాలని
భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ శ్రీ నార్ని తాతాలు (నానాజీ) గారు
జనసేన పార్టీ నాయకులు, నిడదవోలు నియోజకవర్గం, కె.సావరం, ఉండ్రాజవరం మండలం
జననం: 1958
మరణం: 19-03-2023

భార్య: నార్ని ధనలక్ష్మి

కుమారులు: నార్ని రామకృష్ణ, సర్పంచ్, కెసావరం
నార్ని శరత్ కుమార్
కుమార్తె: యర్రంశెట్టి వెంకట రమణ
అల్లుడు: వెంకట సుబ్బారావు (వెంకట్)
తమ్ముడు: నార్ని బ్రహ్మాజీ (లేటు)
తమ్ముడు - మరదలు:
నార్ని తాతాజీ, ప॥గో॥జిల్లా బి.జె.పి. అధ్యక్షులు - పూర్ణిమజ్యోతి
చెల్లెళ్ళు - బావలు: తోట సుబ్బలక్ష్మి - చిన వెంకన్న
పులుపు అక్కమాంబ - శ్రీను

కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

**ప్రకటన**

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : పిఠాపురం

I.A. No. 106/2023
O.S. No. 53/2023

Between:
గురవాని నానాజీ ...పిటీషనరు / వాది
మరియు
గొర్రెల మంగబాబు ...రెస్పాండెంట్ / ప్రతివాది

రెస్పాండెంట్ / ప్రతివాది :
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 42 సం॥లు, డో.నెం. 6-1-123, మారెమ్మతల్లి గుడి దగ్గర, మిరపకాయల వీధి, పిఠాపురం, పిఠాపురం పి.జె.సి.జె.సి. పరిధి

పై నెంబరు పిటీషన్ నందు రెస్పాండెంట్ / ప్రతివాది అయిన మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను అవి తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీకు నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 16-04-2024** తేదీ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాను మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట **ది. 16-04-2024వ సం॥రం తేదీని ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటీషన్ మీ పరోక్షమందు తీర్మానించబడును.

**వాయిదా : 16-04-2024**

మేరుగు రాజారావు
సి.హెచ్. రమణి, అడ్వకేట్స్
పిఠాపురం. పిఠాపురం.
ది.03-04-2024 సెల్: 94405 22671

**ప్రకటన**

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో : పిఠాపురం

O.S. No. 53/2023

Between:
గురవాని నానాజీ ...వాది
మరియు
గొర్రెల మంగబాబు ...ప్రతివాది

ప్రతివాది :
గొర్రెల మంగబాబు, S/o. వెంకటరమణ, వయస్సు 42 సం॥లు, డో.నెం. 6-1-123, మారెమ్మతల్లి గుడి దగ్గర, మిరపకాయల వీధి, పిఠాపురం, పిఠాపురం పి.జె.సి.జె.సి. పరిధి

పై నెంబరు దావా నందు ప్రతివాది అయిన మీకు ఎన్నిమార్లు సమన్లు పంపినను అవి తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నందున, మీకు సమన్లు నిమిత్తం శ్రీ కోర్టువారు **ది. 16-04-2024** తేదీ పేపర్ ప్రకటన ద్వారా వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాను మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ గారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట **ది. 16-04-2024వ సం॥రం తేదీని ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావా మీ పరోక్షమందు తీర్మానించబడును.

**వాయిదా : 16-04-2024**

మేరుగు రాజారావు
సి.హెచ్. రమణి, అడ్వకేట్స్
పిఠాపురం. పిఠాపురం.
ది.03-04-2024 సెల్: 94405 22671

**మహారాజశ్రీ పెద్దాపురం 7వ డిస్ట్రిక్ట్ జడ్జి వారి కోర్టులో**

O.S. No. 121/2015

*బిట్వీన్:*
శ్రీమతి చిన్నం వెంకటలక్ష్మి మరియు మరియొకరు -వాదులు
మరియు
M/s. ఆంధ్రాబ్యాంకు (A Banking Company) రిప్రజెంటెడ్ ఇట్స్ ఛైర్మన్, హైదరాబాదు మరియు ఇతరులు -ప్రతివాదులు

*To:*
D-5: కర్రి వెంకట కృష్ణారెడ్డి, తండ్రి: తిరపారెడ్డి, డోరు నెం. 3-25, సర్పవరం, కాకినాడ.

పై నెంబరు దావా నందు 5వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించినను మీరు పుచ్చుకొనక ఎవాయిడ్ చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు మేరకు ఈ పబ్లికేషన్ ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, పై దావాలో 5వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది. 16-4-2024 వాయిదా అయివున్నది. అందువలన మీరు **ది. 16-4-2024వ తేదీ ఉదయం 10 గం॥ 30 ని॥లకు** పై కోర్టు నందు హాజరై మీరు స్వయముగా గాని, మీ అడ్వకేట్ ద్వారా గాని మీ అభ్యంతరములు తెలియజేసుకొనవలెను. లేని యెడల మిమ్ములను Exparte చేసి మీ పరోక్షమున పై దావా తీర్మానము చేయబడునని ఇందు మూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

ఇ.మురళీ శ్రీధరబాబు
(ఇ.యమ్.యస్.బాబు)
రాజమహేంద్రవరం అడ్వకేట్, 74-7-34,
05-4-24 సూర్యోదయ టవర్స్, గాంధీపురం
రాజమహేంద్రవరం

**In the Court of the 4th Additional District Judge at Kakinada**

I.A. No. 729/2022
I.A. No. 728/2022
I.A. No. 83/2022 in
O.S. No. 274/2018

*Between:*
Yalla Veera Venkata Ramana and others ***...Petitioners/ Plaintiffs***
AND
Yalla Venkatachalam and Others ***...Respondents***

*To:* **Respondents/ Proposed Parties Legal Heairs:**

***R-13:*** Yalla Ganga Bhavani, W/o. (late) Venkata Balaji, Hindu, aged 41 years, R/o. D.No. 32-3-4, Yalla vari Street, Kakinada.

***R-14:*** Yalla Lovaraju Naidu, S/o. (late) Venkata Balaji, Hindu, aged 21 years, R/o. D.No. 32-3-4, Yalla vari Street, Kakinada.

***R-15:*** Yalla Venkatachalam, S/o. (late) Venkata Balaji, Hindu, aged 20 years, R/o. D.No. 32-3-4, Yalla vari Street, Kakinada.

*(The proposed 13 to 15 are the proposed legal heirs of the deceased 2nd Defendant)*

***...Respondents***

పై నెంబరు పిటీషన్‌లో 2వ రెస్పాండెంట్ అయిన Yalla Venkata Balaji గారు చనిపోయినందున వారి వారసులు అయిన 13 to 15 రెస్పాండెంట్స్‌ను దావాలో ప్రతివాదులుగా చేర్చుట కొరకు పై నెంబరు పిటీషను దాఖలు చేసి I.A. 729/2022, I.A. 728/2022, I.A. No. 83/2022 లలో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 18-4-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై పిటీషన్స్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.వి.ఎస్.వి.లక్ష్మాజిరావు
అడ్వకేట్, కాకినాడ
సెల్: 9866211196